APTEL/26/A4269


# అనంత సూర్య
తెలుగువార్త

ప్రచురణ : శ్రీ సత్యసాయి / అనంతపురం   ఎడిటర్ : సి హరికృష్ణ   మంగళవారం 02, జూన్ 2026   సంపుటి: 01   సంచిక : 07   పేజీలు : 04   వెల: 2-00/-


## స్వనిధితో వ్యాపారాభివృద్ధి

- చిరు వ్యాపారులకు అండ
- డిజిటల్ చెల్లింపుల విప్లవం
- ఆర్థిక సాధికారతకు బాట

న్యూఢిల్లీ, జూన్ 1 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి పథకం దేశవ్యాప్తంగా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఎలాంటి హామీ అవసరం లేకుండా రుణాలు అందించడం ద్వారా ఈ పథకం లక్షలాది కుటుంబాల




2లో



2లో

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

- కొలీజియం సిఫార్సులకు ఆమోదం
- కేంద్రం నోటిఫికేషన్ విడుదల
- మహిళా ప్రాతినిధ్యానికి ఊతం

న్యూఢిల్లీ, జూన్ 1 : దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కొలీజియం

## ఎన్డీఏ కార్యాలయంలో తొమ్మిదో రోజు -ప్రజా దర్బార్ కు విశేష స్పందన

విజయవాడ : కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో తొమ్మిదో రోజు కూడా నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. సోమవారం నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ లో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ, బీజేపీ ,జనసేన నేతలతో కలిసి వినతులు స్వీకరించారు.




## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత - ఎమ్మెల్యే సుజనా చౌదరి




విజయవాడ :సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓ సీ ను సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు,కూటమినేతలతో కలిసి అందజేశారు. 55 వ డివిజన్ వించిపేటకు చెందిన దేవకుమార్ ( 68) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ వో సి కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన. రూ 2 లక్షల 90 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు..మాజీ కార్పొరేటర్లు మహ్మద్ అబ్దుల్ ఖాదర్,మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, మరుపిళ్ల రాజేష్ , టీడీపీ నేతలు నాగోతి రామారావు, సయ్యద్ కరిముల్లా, జనసేన నేత ఏలూరు సాయి శరత్,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి , టీడీపీ మహిళా నేత బంకా నాగమణి పాల్గొన్నారు.

## విశాఖకు ఎయిర్ట్రంక్ ఆహ్వానం

- లోకేష్ కీలక భేటీ
- డేటా హబ్‌గా విశాఖ
- పెట్టుబడులపై ఆశాభావం

ముంబయి, జూన్ 1 : ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన ప్రయత్నాలను మరింత వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల నిర్వహణలో ప్రముఖ స్థానంలో ఉన్న ఎయిర్‌ట్రంక్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి రాబిన్ ఖుదాతో ముంబయిలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో ఎయిర్‌ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ఆహ్వానించారు.



## పేదల సేవే ప్రభుత్వ ధ్యేయం

- తునిలో సీఎం పర్యటన
- సంక్షేమం అభివృద్ధి కలయిక
- స్వర్ణాంధ్ర లక్ష్యంగా అడుగులు

కాకినాడ, జూన్ 1: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొని ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. బహిరంగ సభలకు వచ్చిన ప్రజలు మధ్యలో వెళ్లిపోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్‌లు వేసి నిర్బంధించే పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి నెలకొనేదని వ్యాఖ్యానించారు. అలాంటి పాలన నుంచి జూన్ 4న ప్రజలు తమ ఓటుతో రాష్ట్రానికి విముక్తి కల్పించారని, ఆ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో నిర్వహించిన "పేదల సేవలో" కార్యక్రమంలో పాల్గొన్న

2వ పేజీలో





## నాల్కో పనితీరుపై సమీక్ష

- అధికారులతో కీలక సమావేశం
- ఉత్పత్తి సామర్థ్యంపై దృష్టి
- స్వావలంబన భారత్ లక్ష్యం
- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

సమావేశంలో నాల్కో ఉత్పత్తి సామర్థ్యం, గనుల నిర్వహణ, న్యూఢిల్లీ, జూన్ 1 : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి జాతీయ అల్యూమినియం సంస్థ నాల్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంస్థ ప్రస్తుత కార్యకలాపాలు, ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

2లో

- పాయకరావుపేటలో పర్యటన
- అకాల వర్షాలపై విచారం
- ప్రభుత్వ అండ ఉంటుందన్న భరోసా



పాయకరావుపేట, జూన్ 1 : రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేటలో పర్యటించి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## ఏపీపై దక్షిణ కొరియా ఆసక్తి

- పెట్టుబడులపై కీలక చర్చలు
- ఫుట్‌వేర్ రంగానికి ఊతం
- ఉపాధి అవకాశాల విస్తరణ
- మంత్రి పయ్యావుల కేశవ్

2వ పేజీలో

అమరావతి, జూన్ 1 : ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దక్షిణ



## బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ

- ముప్పై ఐదుగురికి అవకాశం
- లోక్ భవన్ కార్యక్రమం
- మరో విస్తరణకు అవకాశం



# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

(మొదటి పేజీ తర్వాత)

కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం అకాల వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన అరట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ కుటుంబాలను మంత్రి సందర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారి బాధను పంచుకున్నారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అకాల వర్షాల కారణంగా జరిగిన ప్రాణనష్టం బాధాకరమని అనిత పేర్కొన్నారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన వారిపై పడిన విషాదాన్ని మాటల్లో వర్ణించలేమని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం వారి వెన్నంటే ఉ ఒటుందని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. స్థానిక పరిస్థితులపై కూడా ఆరా తీసి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే తాను ఈ పర్యటన చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వంగలపూడి అనిత ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలు ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, ఎలాంటి ఆపద వచ్చినా ప్రజలకు అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు.

# పేదల సేవే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తర్వాత)

ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత పాలకులు కేవలం బటన్ నొక్కి ప్రచారానికే పరిమితమయ్యారని, ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం ప్రజల వద్దకే వెళ్లి వారి అవసరాలు తెలుసుకుంటూ సేవలు అందిస్తోందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలకు చేర్చామని చెప్పారు. దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పది వేల నుంచి పదిహేను వేల రూపాయల వరకు ఆరోగ్య పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. 2024 జూలై నుంచి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో 65 వేల 887 కోట్ల రూపాయలు పంపిణీ చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి ఏడాది ఈ పథకం కోసమే సుమారు 32 వేల కోట్ల రూపా-యలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 62.34 లక్షల మందికి 2,729 కోట్ల రూపాయల పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, దేశంలోనే అత్యధిక స్థాయిలో పింఛన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి కల్పనకు కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్రానికి 23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించామని, వాటి ద్వారా 23 లక్షల ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ సమీపంలో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లిలో ఉక్కు నగరం, విశాఖలో డేటా కేంద్రం వంటి భారీ ప్రా-జెక్టులు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా-యని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. "సంజీవని" కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడికి డిజిటల్ ఆరోగ్య రికార్డులు రూపొందించి, కృత్రిమ మేధస్సు ఆధారిత వైద్య సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, 2047 స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# స్వనిధితో వ్యాపారాభివృద్ధి

(మొదటి పేజీ తర్వాత)

జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. 2020లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1.12 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. దేశంలోని నగరాలు, పట్టణాల్లో నివసించే 75 లక్షలకుపైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 17 వేల 800 కోట్ల రూపాయలకు పైగా రుణాలు పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. పథకానికి వస్తున్న విశేష ఆదరణను దృష్టిలో ఉంచుకుని దీనిని మరో నాలుగేళ్ల పాటు పొడిగిస్తూ 2030 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. చిన్న వ్యాపారులకు ఆర్థికంగా బలాన్నివ్వడంతో పాటు స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. పీఎం స్వనిధి పథకం డిజిటల్ లావాదేవీల విస్తరణలో కూడా విశేష ఫలితాలు సాధించింది. దేశవ్యాప్తంగా 55 లక్షలకుపైగా లబ్ధిదారులు డిజిటల్ వేదికలతో అనుసంధానమ-య్యారు. వీరు కలిపి 841 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించగా, వాటి మొత్తం విలువ 8.96 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు అందించిన నగదు ప్రోత్సాహకాలు, వడ్డీ రాయితీల రూపంలో లబ్ధిదారులకు సుమారు 800 కోట్ల రూపాయల ప్రయోజనం లభించింది. ఈ పథకం కింద మూడు దశల్లో ఎలాంటి గ్యారెంటీ లేకుండా 15 వేల రూ-పాయలు, 25 వేల రూపాయలు, 50 వేల రూ-పాయల వరకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలు అందిస్తున్నారు. రెండో దశ రుణాన్ని విజయవంతంగా చెల్లించిన వ్యాపారులకు 30 వేల రూపాయల పరిమితితో యూపీఐ అనుసంధానిత రూపే క్రెడిట్ కార్డు అందిస్తున్నారు. అలాగే స్వనిధి సే సమృద్ధి కార్యక్రమం ద్వారా లబ్ధిదారులను పలు కేంద్ర సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తున్నారు. వ్యాపారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలపై ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నారు. దీనివల్ల వ్యాపార నిర్వహణలో మెరుగైన అవగాహన పెరగడంతో పాటు ఆదాయ వృద్ధికి దోహదపడుతోంది. వ్యాపార కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం లబ్ధిదారుల్లో పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. 2023, 2025 సంవత్సరాల్లో నిర్వహించిన స్వతంత్ర ప్రభావ అంచనా అధ్యయనాల ప్రకారం ఈ పథకం లబ్ధిదారుల వార్షిక ఆదాయం సగటున 20 శాతం మేర పెరిగినట్లు వెల్లడైంది. లబ్ధిదారుల్లో 46 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. అలాగే స-ుమారు 70 శాతం మంది వెనుకబడిన వర్గాలకు చెందినవారు కావడం ఈ పథకం సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని స్పష్టం చేస్తోంది. ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పీఎం స్వనిధి పథకం లక్షలాది వీధి వ్యాపారుల జీవితాల్లో విశేష మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. నమ్మకం, గౌరవం, సాధికారతకు ప్రతీకగా ఈ పథకం నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఏపీపై దక్షిణ కొరియా ఆసక్తి

(మొదటి పేజీ తర్వాత)

కొరియాకు చెందిన ప్రముఖ ఫంక్షనల్ ఫుట్‌వేర్ సంస్థ షూఆల్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చలు జరిపారు. సమావేశంలో ఫుట్‌వేర్ తయారీ పరిశ్రమలతో పాటు ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పారిశ్రామిక మౌలిక వసతులు, రవాణా సదుపా-యాలు, విద్యుత్ సరఫరా, నైపుణ్యం కలిగిన మానవ వనరుల గురించి మంత్రి వివరించారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకాలు, పారదర్శక పారిశ్రామిక విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ గురించి కూడా పయ్యావుల కేశవ్ వివరించినట్లు సమాచారం. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. దక్షిణ కొరియాకు చెందిన షూఆల్స్ సంస్థ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు వెల్లడైంది. ఫుట్‌వేర్ రంగంలో ఆధునిక సాంకేతికతతో కూడిన తయారీ యూనిట్ల ఏర్పాటుపై చర్చించినట్లు సమాచారం. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలపై కూడా ఇరు వర్గాలు అభిప్రాయాలు పంచుకున్నాయి. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పడటంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉ ఒదని మంత్రి పేర్కొన్నారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది ఊతమిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# అమలాపురం అభివృద్ధికి వేగం

(మొదటి పేజీ తర్వాత)

ెకూడా మంత్రి పరిశీలించారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. నల్ల వంతెన నుంచి ఎర్ర వంతెన వరకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్ రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ రహదారి పూర్తయితే రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి విమర్శలు చేశారు. ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు ద్వారా మంజూరైన 5,350 కోట్ల రూపాయలను రాష్ట్ర వాటా నిధులు సమకూర్చడంలో వైఫల్యం కారణంగా వినియోగించుకోలేకపోయారని ఆరోపించారు. దీంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. సమగ్ర రహదారి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధునిక పౌర సదుపా-యాలను కల్పించి అమలాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉ న్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

(మొదటి పేజీ తర్వాత)

ఇటీవల సిఫార్సు చేసిన పేర్లకు కేంద్రం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. కొత్తగా నియమితులైన వారిలో సీనియర్ న్యాయవాది వి మోహన, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరి నియామకాలతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య మరింత బలపడనుంది. న్యాయవ్యవస్థలో అనుభవజ్ఞులైన వ్యక్తులకు అవకాశం కల్పించడం ద్వారా న్యాయపరమైన వ్యవహారాల పరిష్కారానికి మరింత వేగం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ జాబితాలో వి మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాదిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె 1988లో కోయంబత్తూరు న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల న్యాయ విద్యా కోర్సులో తొలి బ్యాచ్ విద్యార్థిగా చదువు పూర్తి చేశారు. అనంతరం ప్రముఖ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్ వద్ద జూనియర్‌గా పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించారు. 1996లో అడ్వకేట్ ఆన్ రికార్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా న్యాయవాద వృత్తిని కొనసాగించారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో కపిల్ సిబల్, కేకే వేణుగోపాల్, పి చిదంబరం, అరుణ్ జైట్లీ, అంద్యార్జున వంటి ప్రముఖ న్యాయవాదులతో కలిసి అనేక కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. 2015 ఏప్రిల్ 23న ఆమెకు సీనియర్ న్యాయవాది హోదా లభించింది. వి మోహన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడంతో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం మరింత బలోపేతమైంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో మహిళా జడ్జిల సంఖ్య రెండుకు చేరింది. న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న సంకేతంగా ఈ పరిణామాన్ని న్యాయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కొత్త న్యాయమూర్తుల నియామకాలతో సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియకు ఊతం లభించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో విభిన్న అనుభవాలు కలిగిన న్యాయమూర్తులు చేరడం వల్ల న్యాయ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఎన్డీఏ కార్యాలయంలో తొమ్మిదో రోజు –ప్రజా దర్బార్ కు విశేష స్పందన

(మొదటి పేజీ తర్వాత)



ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారు. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నారు .మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం .టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ .టీడీపీ మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ .బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి పశ్చిమ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తెలిపారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేత బంకా నాగమణి,కూటమి నేతలు కామ దేవ రాజ్, సయ్యద్ కరిముల్ల,నాగోతీ రామారావు , బొల్లేపల్లి కోటేశ్వ-రరావు, ఏలూరు సాయి శరత్, గన్నవరపు శ్రీనివాసరావు, పగడాల కృష్ణ, దేవిన హరి ప్రసాద్, బొబ్బిలి లీలా కుమార్ పాల్గొన్నారు.

# నాల్కో పనితీరుపై సమీక్ష

(మొదటి పేజీ తర్వాత)

ముడి పదార్థాల లభ్యత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష జరిగింది. దేశ ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా ఖనిజ, లోహ రంగాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడం, ఖనిజాలు నుంచి తుది ఉత్పత్తుల వరకు విలువ ఆధారిత వ్యవస్థను మరింత బలపరచడం అత్యంత అవసరమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ అవసరాలను తీర్చేందుకు సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఖనిజ వనరుల భద్రత, స్థిరమైన అభివృద్ధి, దేశీయ ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో నాల్కో కీలక పాత్ర పోషించాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన స్వావలంబన భారత్, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాల సాధనలో నాల్కో పాత్ర ఎంతో కీలకమని కిషన్ రెడ్డి అన్నారు. దేశీయ పరిశ్రమల బలోపేతం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, ఖనిజ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో సంస్థ ముందుండాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతికత వినియోగం, వనరుల సమర్థ నిర్వహణ ద్వారా నాల్కో దేశ అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషిస్తుందని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ దిశగా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# విశాఖకు ఎయిర్‌ట్రంక్ ఆహ్వానం

(మొదటి పేజీ తర్వాత)

సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ విశాఖపట్నం వేగంగా కృత్రిమ మేధస్సు, డేటా హైపర్‌స్కేల్ కేంద్రంగా ఎదుగుతోందని తెలిపారు. ఇప్పటికే గూగుల్ కృత్రిమ మేధ-స్సు కేంద్రం, రిలయన్స్ డేటా సెంటర్, అదానీ కనెక్స్ ప్రాజెక్టులు పురోగతిలో ఉ న్నాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భౌగోళిక అనుకూలత, కనెక్టివిటీ వంటి అన్ని అంశాల్లో విశాఖ ప్రత్యేక స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో ఆరు గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుందని లోకేష్ వెల్లడించారు. బహుళ గిగావాట్ కృత్రిమ మేధస్సు మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంపూర్ణ సాంకేతిక పర్యావరణ వ్యవస్థను రూపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎయిర్‌ట్రంక్‌ను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావాలన్న ప్రయత్నాలు గత ఏడాది నుంచే కొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా గత అక్టోబర్‌లో రాబిన్ ఖుదాతో తొలిసారి సమావేశమైన లోకేష్ రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారుల మధ్య పలుమా-ర్లు చర్చలు కూడా జరిగాయి. ఇటీవల ఎయిర్‌ట్రంక్ భారత మార్కెట్లోకి అధికారికంగా అడుగుపెట్టడం ఈ చర్చలకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. బ్లాక్‌స్టోన్ మద్దతు ఉన్న లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రా సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా ముంబయి, చెన్నై, హైదరాబాద్ నగరాల్లోని సుమారు ఆరు వందల మెగావాట్ల సామర్థ్య ప్రాజెక్టులు ఎయిర్‌ట్రంక్ ఆధీనంలోకి వచ్చాయి. దీంతో భారత్‌లో సంస్థ కార్యకలాపాల విస్తరణకు మార్గం సుగమమైంది. తాజా భేటీలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను లోకేష్ మరోసారి వివరించగా, రాబిన్ ఖుదా సంస్థ భారత విస్తరణ ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశం ఫలితంగా విశాఖపట్నంలో మరో భారీ పెట్టుబడి ప్రాజెక్టుకు మార్గం సుగమం కావచ్చని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

అనంత సూర్య తెలుగువార్త
మంగళవారం 02, జూన్ 2026

## ముదిగుబ్బ గ్రంథాలయానికి (5) ఎల్ఈడి లైట్లు విరాళం

• ఎల్ఈడి లైట్లు దాతలకు ఘన సన్మానం

ముదిగుబ్బ,జూన్ 1, అనంత సూర్య న్యూస్: ముదిగుబ్బ మండల కేంద్రంలోని ముదిగుబ్బ స్థానిక శాఖ గ్రంథాలయానికి ఎల్ఈడి లైట్లు పాడైపోయిన నేపథ్యంలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడును గ్రంథాలయ సిబ్బంది సంప్రదించగా మనోహనాడు స్పందించి ఎల్ఈడి ట్యాబ్ లైట్ ఏర్పాటు విషయమై చొరవ చూపడం జరిగినది దానికైనా సానుకూలంగా స్పందించి తన ఉదార స్వభావంతో సోమవారం గ్రంథాలయానికి (5) ఎల్ ఈ డి లైట్లును విరాళంగా అందజేశారు ఎంతో గొప్ప మనసుతో గ్రంథాలయ విద్యార్థులకు పాఠకులకు సౌకర్యార్థం ఎలైట్లను విరాళంగా ఇచ్చిన తుమ్మల మనోహర్ నాయుడు ను గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పూలమాలతో వేసి మనోహర్ ను సత్కరించి ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరి చరణ్ మరియు ఇతర ముఖ్య నాయకులు గ్రంథాలయ అభిమానులు గ్రంథాల అధికారి మూడే బొజ్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గాలి వాన బీభత్సం చెట్టు విరిగి ఇండ్ల మీదకు పడిన చెట్టు కొమ్మలు

ముదిగుబ్బ,జూన్ 1,: ముదిగుబ్బ మండల పరిధిలోని మలక వేమల క్రాస్ కదిరి రోడ్డులో సోమవారం వేయకువజామున గాలి వర్షం బీభత్సం కురిసింది కదిరి రోడ్డులో పెద్ద వేపచెట్టు గాలి వర్షానికి మధ్యలో కి విరిగి ఇండ్ల మీదకు పడిన చెట్టు



కొమ్మలు ప్రమాదం తప్పిన ఇండ్ల యజమానులకు ఊపిరి పీల్చుకున్న స్థానికులు విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడింది చుట్టుపక్కల వారు చెట్టు కోత కోసేవారిని పిలిపించి ఇండ్ల మీదకు పడిన చెట్లు కొమ్మలను రంపాల ద్వారా తొలగించారు.

## జూన్ 6వరకు జనగణన సర్వే గడువు పొడిగింపు– మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్

మడకశిర,జూన్ 01,అనంత సూర్య న్యూస్ :జన గణన సెన్సస్ సర్వే నిర్వహణ గడువును ప్రభుత్వం ఇదే నెల 6వరకు గడువును పెంచడం జరిగిందని మడకశిర నగర పంచాయతీ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో విలేకరులరో మాట్లాడుతూ ప్రభుత్వశీ ఎంతో ప్రతిష్టత్మాకంగా



చేపట్టిన జన గణన సెన్సస్ సర్వే మేనెల ఆఖరుకు ముగిసిపోయిన విషయం తెల్సిందేనన్నారు .అయినను ఇప్పటి వరకు 90 శాతంవరకు మాత్రమే సర్వే పూర్తి కావడంతో మడకశిర నగర పంచాయతీ నంద సర్వే వందశాతం పూర్తి చేయుటకు ఈనెల 6వ తేది వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు మడకశిర పట్టణ పరిధి నందు ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు ప్రతి ఇంటికి వెళ్లి జనగణన సర్వే ను 90 శాతం పూర్తి చేశారని, మిగిలినవారు ఈ గడువు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జనగణన సర్వే ను 100% పూర్తి చేయుటకు సహకరిశీచాల్సిందిగా కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలియజేశారు..

## నిరుద్యోగ యువతను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమే టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్

అనంతపురం జూన్ 01 అనంత సూర్య న్యూస్ : ఘత వైసీపీ ప్రభుత్వంలో



నిరుద్యోగ యువతకు రాష్ట్ర లో దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కాలిగా ఉన్నప్పటికీ ప్రతి జనవరి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటన చేసి 5 సంవత్సరాలు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా కాలయాపన చేసి మోసం చేసిన ఘనత జగన్ ప్రభుత్వం..... విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కూడా విడుదల చేయకుండా కనీసం విద్యార్థులకు వారు చదివిన సర్టిఫికెట్స్ కూడా రానివ్వకుండా మోసం చేసింది జగన్ ప్రభుత్వం... 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే విద్యార్థులకు తల్లికి వందనం విడుదల చేసి గడిచిన 23 నెలల్లోనే రెండు సార్లు ఋజ ద్వారా ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు కూటమి ప్రభుత్వం అంటే ఏంటో నిరూపించడం జరిగింది... వైసీపీ పార్టీ మాత్రం కూటమి ప్రభుత్వం పై తప్పుడు నిందలు వేస్తూ నిరుద్యోగ యువత కు ఉద్యోగాలు రానివ్వకుండా చేయాలనీ ప్రయత్నం మానుకోవాలని హెచ్చరిక చేస్తున్నాం.... వైసీపీ పాలనలో రాష్టంలో ఎక్కడ చూసిన గంజాయి మాఫియా తో యువత అందరూ గంజాయికి అలవాటు పడి చెడు దారిలో నడిపించారు... కూటమి ప్రభుత్వం లో గంజాయి మాఫియా ను తరిమి కొట్టి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు.... ముక్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్టానికి అనేక సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకొచ్చి కోట్ల రూపాయలు పెట్టుబడులతో నిరుద్యోగ యువత కు లక్షల్లో ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా విద్యాశాక మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ప్రయత్నం చేయడం రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేయడం జరిగింది వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలు మేము నమ్మం అంటున్న ఇంకా బుద్ధి రానీ వైసీపీ నాయకులను మరొక్కసారి బుద్ధి చెప్పాలని తెలిపారు

# బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ




(మొదటి పేజీ తర్వాత)

కోల్‌కతా, జూన్ 1 : పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన సువేందు అధికారి నాయకత్వంలోని ప్రభుత్వం తాజాగా మంత్రివర్గ విస్తరణ చేపట్టింది. సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం ముప్పై ఐదుగురు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని లోక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ ఆర్ ఎన్ రవి నూతన మంత్రులతో ప్రమాణం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టనున్న ఈ మంత్రులు తమ పదవీ బాధ్యతలను త్వరలో స్వీకరించనున్నారు. మంత్రివర్గ విస్తరణ ద్వారా పాలనలో మరింత వేగం తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ నూట అరవై నాలుగు ఉపనిబంధన ఒకటి ప్రకారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో మొత్తం నలభై నాలుగు మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా ముప్పై ఐదుగురికి చోటు కల్పించడంతో ముఖ్యమంత్రితో కలిపి మంత్రివర్గ సభ్యుల సంఖ్య నలభై ఒకటికి చేరింది. దీంతో ఇంకా ముగ్గురు సభ్యులకు అవకాశం మిగిలి ఉండటంతో భవిష్యత్తులో మరోసారి మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత నెల తొమ్మిదో తేదీన సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిశిత్ ప్రణామిక్, అశోక్ కీర్తనియా, క్షుదిరామ్ టూడు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇప్పుడు జరిగిన విస్తరణతో ప్రభుత్వానికి మరింత విస్తృతమైన మంత్రివర్గ బలం లభించింది. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో దీపక్ బర్మాన్, తపాస్ రాయ్, శంకర్ ఘోష్, మనోజ్ కుమార్ ఒరావోన్, గౌరీ శంకర్ ఘోష్, స్వపన్ దాస్ గుప్తా, కల్యాణ్ చక్రవర్తి, అరుప్ కుమార్ దాస్, దూద్ కుమార్ మోండల్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ చట్టోపాధ్యాయ్, అర్జున్ సింగ్, మాలతీ రావా రాయ్, రాజేష్ మహతా, ఇంద్రాని ఖాన్, కౌషిక్ చౌదరి, గార్గి దాస్ ఘోష్, భాస్కర్ భట్టాచార్య తదితరులు ఉన్నారు. అలాగే దిబాకర్ ఘరామి, సుమన సర్కార్, జోయెల్ ముర్ము, అశోక్ దిండా, ఆనందమయ్ బర్మన్, హరేకృష్ణ బేరా, శంతను ప్రమాణిక్, ఉమేష్ రాయ్, పూర్ణిమా చక్రవర్తి, మౌమితా బిశ్వాస్ మిత్రా, కలితా మాజి, బిషాల్ లామా, అజయ్ కుమార్ పొద్దార్, బిరాజ్ బిశ్వాస్, దీపాంకర్ జానా, అమైరా కిస్కు, నదియార్ చాంద్ బౌరి కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విస్తరణతో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## సంక్షేమ పాలనకు నిదర్శనం.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు
### పెన్షన్ల పంపిణీలో కుంచపు వడ్డే వెంకటేశులు

అనంతపురం, జూన్ 1 అనంత సూర్య న్యూస్ : అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచనల మేరకు నగరంలోని 2వ, 8వ డివిజన్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అన్న విధానంతో పాలన కొనసాగుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగవంతంగా



కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీలం 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి



అనంతపురం, జూన్ 1 అనంత సూర్య న్యూస్ : నగరంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జికి నీలం సంజీవరెడ్డి పేరు పెట్టాలని ఏడీసీసీ మాజీ ఛైర్మన్ తరిమెల కోనారెడ్డి, నీలం అభిమానులు డిమాండ్ చేశారు. నీలం 30వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని శ్రీకంఠం సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని ఏడీసీసీ మాజీ ఛైర్మన్ తరిమెల కోనారెడ్డి కొనియాడారు. రాజకీయ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని గుర్తు చేశారు. పార్టీలో పీసీసీ, ఏఐసీసీ పదవులను అధిరోహించి.. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రపతిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా తెలుగు ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన నేత నీలం అంటూ గుర్తు చేశారు. రైతు బిడ్డ రాష్ట్రపతి కావడం సాధారణమైన విషయం కానప్పటికీ.. ఆ పదవిని ఏకగ్రీవంగా చేజిక్కించుకోవడం తెలుగు జాతికే గర్వకారణమన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయడంలో.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో రాణించడంతో, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఆయన ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శప్రాయమని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఐడీసీ రాష్ట్ర మాజీ ఛైర్మన్ నల్లపరెడ్డి, నీలం అభిమానులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కండి.. త్వరలోనే విత్తన పంపిణీ



- రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- సనపలో పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం
- రూ.82లక్షలతో గోదాం, రూ.80లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లు ప్రారంభం
- 23నెలల్లో చేసిన అభివృద్ధిని గుర్తించాలన్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం, జూన్ 1 అనంత సూర్య న్యూస్ : జిల్లాలో వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులంతా ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలని.. త్వరలోనే ప్రభుత్వం విత్తన పంపిణీ చేస్తుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు అందజేశారు. స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఎమ్మెల్యే సునీతకు ఆహ్వానం పలికారు. పింఛన్లు ఇచ్చేందుకు ఎవరైనా డబ్బు అడుగుతున్నారా.. లేదా ఇబ్బంది పెడుతున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ పింఛన్లు పంపిణీ చాలా బాగా జరుగుతోందన్నారు. ఆ తర్వాత ఆమె గ్రామంలో రూ.82లక్షలతో నిర్మించిన ప్రభుత్వ బహుళ ప్రయోజన గోదాంని ప్రారంభించారు. అలాగే రూ.80లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 12సి.సి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభంపై గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేశారు. ఇటు గోదాం ప్రారంభంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ 23 నెలల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సీసీరోడ్లు, బీటీ రోడ్లు వేశామన్నారు. గ్రామంలో ఎక్కడ సమస్య ఉందని తెలిసినా వెంటనే నిధులు తీసుకొచ్చి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచామన్నారు. ఈరోజు ఎక్కడ చూసినా పింఛన్లు అందుకునే లబ్ధిదారుల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. మంత్రి నారా లోకేష్ మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఎక్కువగా అవకాశాలు వస్తాయన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా.. ఉన్న వాటిని రద్దు చేశారన్నారు. నిర్మాణాలను కూడా ఎక్కడికక్కడ ఆపేశారన్నారు. కూటమి వచ్చాక ఆ నిర్మాణాలన్నీ మళ్లీ ప్రారంభమయ్యాయన్నారు. ప్రస్తుతం ఈ గోదాం నిర్మాణం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతులు పండించిన పంటలను ఇక్కడ నిల్వ చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులంతా సాగుకు సిద్ధం కావాలన్నారు. త్వరలోనే సబ్సిడీపై వేరుసెనగ, కంది, ఆముదం ఇతర విత్తనాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రైతులు పంటలు సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

### ఈద్గా స్థల పరిరక్షణ, కులగణన చేపట్టాలని
# కలెక్టర్‌కు యునైటెడ్ జేఏసీ వినతి

అనంతపురం, జూన్ 1 అనంతసూర్య న్యూస్ : అక్కంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్ ఆర్ కాలనీ (సర్వే నంబర్ 183-2) లో గల ఈద్గా మసీదు స్థలాన్ని ఆక్రమణల నుండి కాపాడాలని, చుట్టూ రక్షణ గోడ నిర్మాణానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు జిల్లా కలెక్టర్‌కు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.

**ప్రధాన డిమాండ్లు :**

రికార్డుల ప్రకారం 12 సెంట్లు ఉన్న ఈద్గా స్థలంలో, పక్కనే ఉన్న ప్రైవేట్ లేఅవుట్ దారులు సుమారు 8 సెంట్ల భూమిని అక్రమంగా ఆక్రమించారని జేఏసీ నేతలు ఆరోపించారు. గతంలో గ్రామ పంచాయతీ తీర్మానం, తహసిల్దార్ పొజిషన్ సర్టిఫికేట్ ఉన్నందున.. ఈ స్థలాన్ని వక్ఫ్ బోర్డుకు కేటాయించి, తక్షణమే రక్షణ గోడ నిర్మించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ



పారదర్శకంగా సాగేలా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే దేశవ్యాప్త జనగణనలో విధిగా "కులగణన"ను చేర్చాలి. మతం మారిన దళితులకు రిజర్వేషన్లు రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా, రిజర్వేషన్ ఫలాలను యథావిధిగా కొనసాగించాలి. ఈ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తగిన చర్యల నిమిత్తం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో యూజెఏసి కన్వీనర్ జాఫర్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనారిటీ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ బాబాషా, నాయకులు గోల్డ్ బాషా, షఫీ, హాజీపీరా, మహమ్మద్ అలీ, జాకిర్, మౌలానా నజీర్, బాబావలి, మహబూబ్ బాషా, ఎస్సీ-ఎస్టీ కన్వీనర్ సాకే హరి, కేశవ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ



అనంతపురం, జూన్ 01 అనంత సూర్య న్యూస్ : అనంతపురం నగరంలోని 35వ సచివాలయం పరిధిలోని బుడ్డప్పనగర్ లో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నెలనెలా పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ఎవరైనా డబ్బులు ఆడిగారా అంటూ ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా షేక్ నసీమా, పార్వతమ్మ, ఇమామ్ బి అనే లబ్ధిదారులకు 4 వేల చొప్పున వృద్ధాప్య పెన్షన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజల సమస్యలు పాలకులకు పట్టవా




అనంతపురం జూన్ 01 అనంత సూర్య న్యూస్ : నగరంలో చిన్నపాటి వర్షానికే పారిశుధ్యం అద్వాన్నంగా తయారయిందని,విద్యుత్ సేవలు నిలిచిపోయాయని అయినా నగర ప్రజల సమస్యలు పాలకులకు పట్టించుకోవడం లేదని మాజీ మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మాజీ మేయర్ మహమ్మద్ వసీం , మొఘల్ సైఫుల్లా బేగ్ , మల్లెమీద నరసిములు లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 3 రోజుల క్రితం కురిసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలీ 3 రోజులు అవుతున్నా ఇప్పటికీ తొలగించలేదన్నారు.అదే విధంగా పరుశుధ్యం కూడా అస్తవ్యస్తంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.అదే విధంగా మే నెల ప్రారంభంలో తీయాల్సిన పూడికతీత ఇప్పుడు వర్షాలు కురుస్తున్న సమయంలో హడావుడిగా చేస్తున్నారని,సకాలంలో పూడికతీత తీయకపోవడం వల్లే ఇలాంటి ఇబ్బందులు తలెత్తాయని,దీనితో పాటు కొన్ని ప్రాంతాల్లో ఇళ్ళలోకి నీరు చేరే అవకాశం ఉండేది కాదని ఆయన పేర్కొన్నారు. నగర పాలక సంస్థ లో ఒక్క ఈఈ తప్పా కమిషనర్ లేరు,ఎస్ఈ లేరు ఇతర అధికారులు లేరని అధికారుల అవగాహన లోపం వల్లే ఇలాంటి దారుణ పరిస్థితులు ఏర్పడిందని ఆయన విమర్శించారు.గతంలో కూడా ఇలాంటి పరిస్థితులు ఎదురైతే అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టామని,నేడు ఆ పరిస్థితి లేదన్నారు.అదే విధంగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా తయారయ్యిందని, వర్షాలు కురిసి విద్యుత్ సరఫరా కొన్ని ప్రాంతాలకు ఆగిపోతే 2 రోజులు గడిచినా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి కాక నీళ్లు లేక,నిద్ర లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,విద్యుత్ బిల్లులపై ఉన్న శ్రద్ధ సేవలు అందించడంపై లేదా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు దారుణంగా తయారు అయ్యాయని ఎంతో నమ్మకంతో ఇక్కడ సేవల కోసం ప్రజలు వస్తుంటే ఆ సేవలు అందించడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు.రోగులకు వెంటిలేటర్ అందుబాటులో ఉండదని,,సరైన భోజనం అందించడం లేదని,వైద్యులు అందుబాటులో ఉండరని,మందులు అందుబాటులో ఉండటం లేదని పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఇక్కడే ఉన్నారని తూతూ మంత్రంగా సమీక్షలు కాకుండా పూర్తి స్థాయిలో ఆసుపత్రిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ సైతం నగర పాలక సంస్థ పారిశుధ్యం తోపాటు,వైద్యం,విద్యుత్ శాఖలపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రజా సమస్యలపైనే మేము ప్రశ్నిస్తామని ఇందులో రాజకీయం లేదని ఆయన స్పష్టం చేశారు.మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వెంటిలేటర్ పై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ప్రచారం జరుగుతోందని వెంటిలేటర్ పై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉందా,అధికారులు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డంప్ యార్డ్ ఈ నెలలో పూర్తి అవుతుంది, రేపటి నెలలో పూర్తి అవుతుందని మాటలు చెపుతున్నారని,చివరకు ఓ స్త్రీ రేపురా అన్నలా ఆయన మాటలు నిలిచేలా ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. 20 ఏళ్లలో జరగని అభిరుద్ది చేసమనిఏ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెపుతున్నారని,ఆయన చేసిన అభిరుద్ధి ఏమిటో 3 రోజులుగా నగర ప్రజలు చూస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెమీద నరసింహులు మాట్లాడుతూ పరుశుధ్యం పై యాక్షన్ ప్లాన్ చేశామని కలెక్టర్, ఎమ్మెల్యే చెప్పారని ప్రజలకు అవగాహన కల్పించక పోవడం వల్ల యాక్షన్ ప్లాన్ వల్ల ఉపయోగం ఏమని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 62 స్థానాలు గెలుస్తామని మాటలు చెపుతున్నారని ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తే ఎన్ని గెలుస్తారో ప్రజలే నిర్ణయిస్తారన్నారు.సమావేశంలో మాజీ కార్పొరేటర్లు శేఖర్ బాబు,శ్రీనివాసులుకమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి,వైసీపీ నాయకులు కుళ్ళాయి స్వామి,శంశుద్దిన్,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు 11-శాతం ఉప కోటా కల్పించాలి
### బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



అనంతపురం, జూన్ 1 అనంత సూర్య న్యూస్ : శాసనసభల్లో ప్రతిపాదిత 33శాతం మహిళా రిజర్వేషన్‌లో భాగంగా బీసీ మహిళలకు ప్రత్యేక ఉప-కోటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2029 నుంచి మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, బీసీ మహిళల వాటాను స్పష్టంగా నిర్ధారించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ మహిళల ఉప-కోటా సమస్య పరిష్కారం కాకపోవడంతో దాదాపు 30 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లులు ఆలస్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోదీ హయాంలో వచ్చిన 2023 మహిళా రిజర్వేషన్ చట్టంలో కూడా ఓబీసీ మహిళల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. 33శాతం మహిళా రిజర్వేషన్‌లో భాగంగా బీసీ మహిళలకు 11శాతం ఉప-కోటా కల్పించాలని, బీసీ ఉప-కోటా లేకుండా, ఈ రిజర్వేషన్ చట్టం బీసీ వర్గాలకు ఆమోదయోగ్యం కాదు.. బీసీ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా బలహీనంగా ఉన్నారని, ఆధిపత్య వర్గాలతో సమానంగా పోటీపడలేరని తెలిపారు. అలాగే బీసీ మహిళా సాధికారతకు మద్దతు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి కోటి రామాంజి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కురుగుంట మనోజ్ కుమార్, గురు ప్రసాద్, చరణ్, పవన్ కుమార్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై అనంత 'యువజనాగ్రహం'

- అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- భారీగా తరలివచ్చిన యువజన విభాగం నేతలు, కార్యకర్తలు
- ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అంటూ నినాదాలు
- ఆందోళనలో పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్
- మెరిట్ లిస్ట్, ఎంపిక వివరాలు వెల్లడించకపోవడం ఏంటి?
- నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని అనంత డిమాండ్
- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా చేతగాని, పనికిమాలిన దద్దమ్మ

అనంతపురం, జూన్ 1 అనంత సూర్య న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ--2025లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం నేతలు ఆరోపించారు. అభ్యర్థులకు న్యాయం చేయడంతో పాటు డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. పెద్ద ఎత్తున యువజన విభాగం నేతలు, కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా "ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అంటూ" నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. "కూటమి పాలనలో లోకేష్‌కు ఉద్యోగం..నిరుద్యోగులకు శఠగోపం".. "నిరుద్యోగుల పొట్టగొట్టడం..సిగ్గుసిగ్గు.." అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. ఆ తర్వాత కలెక్టరేట్ ఎదుట బైఠాయించి డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా దుర్వినియోగం, అర్హతలేని వారికి ఉద్యోగాల కేటాయింపు, పేపర్ లీకేజీ ఆరోపణలు, ఫేక్ సర్టిఫికెట్లతో ఎంపికలు జరిగిన అంశాలపై సీబీఐ దర్యాప్తును కోరారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు.

**నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలి**
**- అనంత వెంకటరామిరెడ్డి**

యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనలో వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు



కల్పిస్తాం.. లేని పక్షంలో రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ముఖ్యమంత్రి అయ్యాక మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో బీజేపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చి మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని మండిపడ్డారు. ఎన్నికల ముందు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తీరా 16 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని.. తీరా డీఎస్సీ ప్రక్రియలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరుద్యోగ యువత పట్ల కూటమి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించిందని, డీఎస్సీలో మెరిట్ జాబితా ప్రకటించకపోవడం ఏంటని ప్రశ్నించారు. లక్షలాది రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత, విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీ బయటపడిందని, రాష్ట్రంలో డీఎస్సీలో అక్రమాలు బయటపడ్డాయన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో 1.35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని గుర్తు చేశారు. దేశంలో ఏ పరీక్షలు జరిగినా మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారని, కానీ ఏపీలో మాత్రం డీఎస్సీ పరీక్షలకు సంబంధించి మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు నిజాయితీ ఉంటే తక్షణం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేసి సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

**విద్యాశాఖ మంత్రిగా చేతగాని దద్దమ్మ**
**- సాకే చంద్రశేఖర్**

రాష్ట్రంలో చేతగాని, పనికిమాలిన దద్దమ్మ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బాగా



చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని యువత భావిస్తే డీఎస్సీ పేరుతో అక్రమాలకు పాల్పడి యువత ఆశలపై నీళ్లు చల్లారని తెలిపారు. ఎన్నికలకు ముందు యువగళం పేరుతో నారా లోకేష్ అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక అడుగడుగునా యువతను మోసం చేస్తున్నారని మండాపడ్డారు. తండ్రీకొడుకులు ఇద్దరూ డీఎస్సీపై తొలి సంతకం చేశారని, పరీక్షల నిర్వహణంలో విఫలం అయ్యారన్నారు. పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. రాష్ట్రంలోని యువతను కూడా ఓట్లు వేయించుకుని మరీ వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదల చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. డీఎస్సీ అక్రమాలపై మాట్లాడితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. యువత తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో యువతే మిమ్మల్ని జుట్టుపట్టుకుని రోడ్డు మీదకు ఈడ్చుకొస్తుందని హెచ్చరించారు. నిరుద్యోగుల తరఫున శాంతియుత నిరసన తెలుపుతుంటే పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. "విద్య, వైద్యం అనేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానమైతే.. మద్యం, గంజాయి చంద్రబాబు విధానమని.. బోత్ ఈజ్ నాట్ సేమ్" అంటూ నారా లోకేష్‌కు చురకలంటించారు. విద్యాశాఖలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, రామాంజి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సురేష్, వంశీ, బిల్లే నాగార్జున, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ బషీద్, తలారి చరణ్, బసవన్న గౌడ, భాస్కర్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస గురుదత్త, ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, యువజన విభాగం నేతలు మసూద్, మైను, హర్ష, నగేష్, రాంభూపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జగదీష్, రెడ్డి సాహిత్, నరేంద్ర, రిజ్వాన్, రోహిత్, మనోజ్, సూర్య, చరణ్, షాషు, కోడూరు రాము, సాయి, అఫ్రీది, మాజీ మేయర్ వసీం, వైసీపీ నేతలు అనంత చంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, పామిడి వీరాంజనేయులు, కొండ్రెడ్డి ఓబిరెడ్డి, వెన్నం శివారెడ్డి, ఇసాక్, సైఫుల్లా బేగ్, రమణారెడ్డి, సంపంగి రామాంజినేయులు, నరేంద్రరెడ్డి, మహేష్‌రెడ్డి, కైలాష్, సాకే చిరంజీవి, గుజ్జల శివయ్య, హరి, మనోజ్, తబ్రేజ్, కిరణ్, విష్ణువర్ధన్, అమ్మవారిపేట శ్రీకాంత్, సతీష్, శ్యాం, షెక్షా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405